

ఓయూ ఓఎస్‌డీ జితేందర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చైతన్యయాదవ్

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

● ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చైతన్యయాదవ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అటెండెన్స్ పేరుతో విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్యయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఓయూలోని ఓఎస్‌డీ జితేందర్ నాయక్‌కు ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూకట్‌పల్లిలోని పలు కళాశాలలు అటెండెన్స్ పేరుతో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు ఆ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అన్వర్, నాయకులు ఉదయ్‌కుమార్, అశ్విన్, జగదీశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



హోమంలో పాల్గొన్న ఆలయ కమిటీ, కాలనీ అసోసియేషన్ సభ్యులు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): శ్రీలా పార్క్‌ప్రైడ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. త్రిదండి చిన్నజీయర్‌స్వామి మంగళ శాసనములతో కోసూరి రామకృష్ణమాచార్యులు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు సుప్రభాత సేవతో ప్రారంభించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న భాస్కర్ డ్యాన్స్ అకాడమీ వారి నృత్య ప్రదర్శన

కొనసాగుతున్న శంకర జయంతి ఉత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఆదిశంకరాచార్యుల గురించి ఎంత చెప్పినా తక్కువేనని డా. గరికిపాటి నరసింహారావు అన్నారు. తొమ్మిదో ఫేజ్‌లోని విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో జగద్గురు ఆదిశంకరాచార్య భక్తమండలి ఆధ్వర్యంలో జరుగుతున్న శంకర జయంతి ఉత్సవాలకు మంగళవారం గరికపాటి హాజరై శివానందలహరి స్తోత్రంపై ప్రవచనం వినిపించారు. అంతకు ముందు భాస్కర డ్యాన్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడున్న వారిని ఆకట్టుకున్నాయి.



బొటానికల్ గార్డెన్

అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

రాయదుర్గం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డెక్కన్‌వుడ్స్ ట్రైల్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎకో టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ తెలిపారు. మే 3 సాయంత్రం 4 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు చిలుకూరు రిజర్వ్ ఫారెస్టు ప్రాంతంలోని నేచర్ క్యాంపులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా టీం బిల్డింగ్, టెంట్ పిచింగ్, రాత్రిపూట అడవిలో నడక, నైట్ క్యాంపింగ్, క్యాంప్‌ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికి సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, ఉదయం బ్రేక్‌ఫాస్ట్ సదుపాయం కల్పిస్తారని చెప్పారు. కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌లో ఎకో బస్ టూర్‌లో భాగంగా ప్రతి శనివారం మొదటగా బొటానికల్ గార్డెన్ సందర్శన. అక్కడి నుండి బ్యాటరీ వెహికిల్‌లో వృక్ష పరిచయ క్షేత్రానికి తీసుకువెళ్లి మొక్కలు, థీమ్‌పార్కు, సందర్శనకు వెళ్లనున్నారు. 4న ఉదయం 6నుంచి 9.30గంటల వరకు ఫారెస్ట్ ట్రెక్ పార్కు, మంచిరేవులలో బర్డ్‌వాక్ కార్యక్రమం ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 94935 49399, 98852 98980 నంబర్లలో సంప్రదించాలని రంజిత్ నాయక్ సూచించారు.

పసిడి కొందాం పదా..!

● నేడే అక్షయ తృతీయ
● సంపద, శాంతికి సంకేతం
● బంగారం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి



నేడే అక్షయ తృతీయ..

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. ఇది చాలాకాలంగా ఆనవాయితీగా వస్తోంది. అక్షయ తృతీయ రోజున పసిడి కొనుగోలు చేస్తే శుభప్రదమని చాలా మంది నమ్ముతుంటారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర విపరీతంగా పెరిగాయి. తులం బంగారం ధర లక్ష దాటేసింది. ఇలాంటి వేళ బంగారం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని పలువురు సూచిస్తున్నారు. నేటి ఉదయం ఏడు గంటల నుంచే ప్రజలతో బంగారం దుకాణాలు కిటకిటలాడనున్నాయి.

వేడుక ఏదైనా బంగారం కొనాల్సిందే. అందులోనూ అక్షయ తృతీయ మరీ ప్రత్యేకం. వైశాఖ శుద్ధ తదియ రోజున అక్షయ తృతీయ పండుగ జరుపుకుంటాం. నిజానికి ఈ రోజును లక్ష్మీదేవికి సంబంధించిన వేడుకగా భావిస్తారు. అక్షయ తృతీయ అంటే సంపద, శాంతి, ధన, ధర్మానికి తెరిచే ద్వారంగా శుభసూచకంగా భావిస్తారు. అందుకే ఈ రోజున తప్పనిసరిగా బంగారం కొనాలని చాలా మంది ఆశపడుతుంటారు.

అమ్మకానికి సిద్ధమైన పసిడి దుకాణాలు..

అక్షయ తృతీయను పురస్కరించుకుని బంగారం అమ్మేందుకు పసిడి దుకాణాలు సిద్ధమయ్యాయి. కేపీహెచ్‌బీ, భాగ్యనగర్, వివేకానందనగర్, బాలాజీనగర్, మూసాపేట్ వైజంక్షన్‌లలో పదుల సంఖ్యలో పసిడి దుకాణాలు ఉన్నాయి. చిన్న దుకాణం నుంచి పెద్ద దుకాణాలను అందంగా ముస్తాబు చేశారు. కస్టమర్లను ఆకట్టుకునేందుకు వారం, పది రోజులుగా పలు షాపులు ఆఫర్లు ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. అయితే అప్పు చేసి బంగారం కొనుగోలు చేయొద్దని పలువురు సూచిస్తున్నారు. అప్పు చేసి కొనడం తాత్కాలిక ఆనందమే కానీ తెచ్చిన అప్పును తీర్చేందుకు పడే వేదన అంతాఇంతా కాదు. తప్పదు అనుకుంటే ఒక గ్రాము గోల్డ్ కాయిన్ లక్ష్మీదేవి రూపం లేదా బిస్కెట్ల రూపంలో కూడా లభ్యమవుతున్నాయి. వాటిని కొనుగోలు చేసి పూజ చేసుకోవడం మంచిది.

జాగ్రత్తలు తప్పనిసరి..

ప్రస్తుతం బంగారం ధర విపరీతంగా పెరిగింది. పది గ్రాముల బంగారం ధర లక్ష దాటింది. ఇలాంటి వేళ బంగారం కొనుగోలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని జాగ్రత్తలు మీ కోసం..

- బంగారం ఎంత కొంటే అంత వెండి ఆభరణాలు ఉచితంగా ఇస్తాం. అని ఎవరైనా ప్రకటిస్తే నమ్మొద్దు. అలాంటి ఆఫర్లు ఏమి ఉండవు. ఏడాది పాటు ఫ్రీ ఇన్స్యూరెన్స్ ఇవ్వమని అడగాలి.
- బంగారు ఆభరణాలు కొంటే మేకింగ్ చార్జీలు తీసుకోం. ఓన్లీ వీఏ (వాల్యూ యాడెడ్) అది కూడా 2-12శాతం మాత్రమే. మిషన్ హ్యాండ్ మేడా లేదా అన్నది చూసుకోవాలి.
- పసిడి కొనుగోలు సమయంలో డెబిట్, క్రెడిట్ కార్డులు ఉపయోగిస్తే ఎటువంటి చార్జీలు ఉండవు.
- పసిడి కొంటే 50శాతం వరకు రాయితీ అంటున్నారు అంటే మీరు కొనే నగలపై వీఏకు మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుంది.
- తప్పనిసరిగా హాల్‌మార్క్ ఉన్న వాటిని మాత్రమే కొనుగోలు చేయండి. బిల్లు ఇస్తే జీఎస్‌టీ 3శాతం ఉంటుంది. బిల్లు వద్దనుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారు.
- బంగారాన్ని డిజిటల్ రూపంలోనూ కొనుగోలు చేయొచ్చు. వీటిని డిజిటల్ గోల్డ్ అంటారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం

● సభ సక్సెస్ ఓర్వలేకనే కాంగ్రెస్ మంత్రుల విమర్శలు
● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): దేశంలోనే ఎక్కడా లేని విధంగా రజతోత్సవ సభకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడాన్ని ఓర్వలేకనే కాంగ్రెస్ మంత్రులు బీఆర్‌ఎస్‌పై విమర్శలు గుప్పిస్తున్నారంటూ మంత్రులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ సభ సక్సెస్‌పై మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు వినేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నలుమూలల నుంచి వచ్చిన ఎన్నో వాహనాలను సభకు రాకుండా పథకం ప్రకారం కాంగ్రెస్ పాలకులు అడ్డుకున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలైన తులం బంగారం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు ప్రజలకు అందించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తు చిత్తుగా ఓడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ కనబరిచిన యువకులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

వెయిట్ లిఫ్టింగ్‌లో యువకుల ప్రతిభ

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో శంషీగూడాకు చెందిన ముగ్గురు యువకులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మంగళవారం కలిశారు. వారిని అభినందించిన ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాధవరం రంగారావు, స్నేహ విద్యాసంస్థల, స్నేహ జిమ్ ఛైర్మన్ రాజు, వెయిట్‌లిఫ్టర్లు రవికుమార్, అఖిల్, రాజు పాల్గొన్నారు.

విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

● కాంగ్రెస్ కార్యకర్తలకు బండి రమేశ్ పిలుపు

బాలానగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ స్థాయి సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, బుధవారం సాయంత్రం 3గంటలకు గూడ్స్‌షెడ్ రోడ్డులోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, జిల్లా పరిశీలకులు పారిజాత నర్సింహరెడ్డి పాల్గొంటారన్నారు.



కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న రమేశ్

పలువురు కాంగ్రెస్‌లో చేరిక

అల్లాపూర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత దేవరింటి మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివేకానందనగర్‌కు చెందిన కడపర్తి ఉపేందర్, రమేశ్ ఆచారిలకు కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై స్థానికంగా పూర్వ వైభవం సంతరించుకుటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదినారాయణ, డివిజన్ నేతలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● లేబర్ సెల్ అధ్యక్షుడు భాస్కర్ ● ప్రభుత్వ ప్రధాన సలహాదారుడికి వినతి

బాలానగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కార్మికులకు బీవోసీడబ్ల్యూ వెల్ఫేర్ కార్డులు ఉండేలా కార్మిక చట్టంలో మార్పులు చేయాలని లేబర్ సెల్ అధ్యక్షుడు భాస్కర్, మేడ్చెల్-మల్కాజిగిరి లేబర్ సెల్ అధ్యక్షుడు కాందాడి సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గ లేబర్ సెల్ నాయకులు మంగళవారం ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం కార్మిక చట్టాల్లో మార్పు తీసుకువచ్చి భవన నిర్మాణ యజమానులకు, డెవలపర్స్, కాంట్రాక్టర్స్, బిల్డర్స్‌లకు సంబంధించిన శాఖల ద్వారా ప్రత్యేక షరతులు విధించి అర్హులైన ప్రతీ ఒక్క గృహ నిర్మాణ కార్మికుడికి తప్పనిసరిగా బీవోసీడబ్ల్యూ వెల్ఫేర్ కార్డు ఉంటేనే పని కొనసాగించాలని కోరారు. కార్మికులకు అవగాహన కల్పించడ కోసం కార్మిక శాఖ ద్వారా పత్రికా ప్రకటనలు చేయిస్తే బాగుంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అర్హులైన సంఘటిత, అసంఘటిత కార్మికులు, వీధి వ్యాపారులు తప్పనిసరిగా కార్మిక బీమా పథకంలోకి చేరే విధంగా మార్పులు చేసి కొత్త పథకాలను అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



వేంనరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న లేబర్ సెల్ నాయకులు

పేద విద్యార్థులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్టకు చెందిన అబ్దుల్ గఫూర్, సఫియా సుల్తాన్‌ల కుమార్తె ఇఫాతున్నీసా గురుకుల ఇంటర్మీడియట్ పరీక్షలో 991 మార్కులతో రాష్ట్రంలో 5వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుటుంబ సభ్యులతో పాటు ఇఫాతున్నీసా ఎమ్మెల్యేను కలిసింది. విద్యార్థినికి వివేకానంద్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రానున్న రోజుల్లో ఇఫాతున్నీసా విద్యాభ్యాసం కోసం తమ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అజం పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

అంధకారంలో శ్రీరాంనగర్

● ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు
● పట్టించుకోని అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కైత్లాపూర్‌లోని శ్రీరాంనగర్‌లో అంధకారం నెలకొంది. కొన్ని రోజులుగా వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రివేళల్లో బయటకు వెళ్లేందుకు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశామని అధ్యక్షుడు కృష్ణారావు తెలిపారు. వీధుల్లోనే కాదు ప్రధన రహదారుల్లోనూ లైట్లు వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉద్యోగులు, వ్యాపారులు రాత్రి సమయంలో విధులు ముగించుకుని ఇంటికి చేరుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎలక్ట్రికల్ డీఈఈ స్వప్నరాజ్‌ను వివరణ కోరగా.. కాంట్రాక్ట్ గడువు ముగియడంతో వారం రోజులుగా పనులు జరగడం లేదు. శ్రీరాంనగర్‌లో వీధి దీపాల గురించి తనకు ఫిర్యాదు అందింది. త్వరలోనే దీపాలు పునరుద్ధరిస్తామని డీఈఈ తెలిపారు.



శ్రీరాంనగర్ చౌరస్తాలో వెలగని వీధి దీపాలు



జీఎం ప్రభాకర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న శ్రావణ్‌కుమార్

పేదల మోటర్లు జప్తు చేయొద్దు

● జలమండలి జీఎంకు మాజీ కార్పొరేటర్ వినతి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): బస్తీలోని పేద ప్రజల నీటి మోటార్లను జప్తు చేయవద్దని జలమండలి జీఎం ప్రభాకర్‌ను మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు మంగళవారం జలమండలి జీఎంకు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మూసాపేట్ డివిజన్‌లోని జనతానగర్, వడ్డెరబస్తీ, భరత్‌నగర్ ఈడబ్ల్యూఎస్, చైతన్య బస్తీ, మూసాపేట్ ఓల్డ్ విలేజ్ ప్రజలు జలమండలి సరఫరా చేసే నీటిపైనే ఆధారపడుతున్నారన్నారు. లోప్రెషర్ వల్ల మోటార్లు బిగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని వారి మోటార్లను సీజ్ చేయద్దని, తాగునీటి ప్రెషర్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు గరిగె తుకారాం, నరేశ్, అక్బర్ పాల్గొన్నారు.

ట్రాలీ ఆటో ఢీకొని పలువురికి గాయాలు

● రెండు కార్లు, బైకు ధ్వంసం

హైదర్‌నగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ట్రాలీఆటో ఢీకొని పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ నుంచి వస్తున్న ఆటో ముందు వెళ్తున్న ఒక బైక్, రెండు కార్లను ఢీ కొట్టింది. ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. వాహనదాలు ధ్వంసమయ్యాయి. పలువురు ట్రాలీ డ్రైవర్‌పై చేయిచేసుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో జనం గుమిగూడి ఉండడంతో ట్రాఫిక్ స్తంభించింది. ట్రాలీ ఆటోడ్రైవర్ షేక్ అహ్మద్‌పై చర్యలు తీసుకోవాలని కార్లు దెబ్బతిన్న ఓనర్లు పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన మనోజ్ మహతో(40) బతుకు దెరువు కోసం మేడ్చల్‌లోని దేవరయాంజల్ గ్రామానికి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతనికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తను మనస్తాపానికి గురై ఈ నెల 28న రాత్రి తాను నివాసముంటున్న ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులే అతడి ఆత్మహత్యకు కారణమని కుటుంబ సభ్యులు, పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

చెరువులో దూకి వ్యక్తి బలవన్మరణం



రాజశేఖర్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వాకింగ్‌కు అని ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తేలాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు కథనం ప్రకారం.. జీడిమెట్ల గ్రామానికి చెందిన ఏనుగుల రాజశేఖర్(45) మోడీ బిల్డర్స్‌లో పని చేసేవాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతేడాది ఇతని కుమారుడు మరణించాడు. 8 నెలల క్రితం రాజశేఖర్ కంటి ఆపరేషన్ చేయించుకున్నాడు. డయాబెటిస్ ఉండటంతో కంటి ఆపరేషన్ వికటించింది. అప్పటి నుంచి రాజశేఖర్ ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ నెల 27న సాయంత్రం వాకింగ్‌కు వెళ్తున్నా అని ఇంట్లో చెప్పి వెళ్లిన అతను తిరిగిరాలేదు. చుట్టు పక్కల వెతికిన కుటుంబ సభ్యులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, మంగళవారం వెన్నెలగడ్డ చెరువులో ఓ వ్యక్తి మృతదేహం తేలియాడుతుండగా గమనించిన స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి కుటుంబ సభ్యులను పిలిపించి చూపించగా, మృతుడు రాజశేఖర్ అని గుర్తించారు. కాగా, మానసిక ఒత్తిడిని తట్టుకోలేకే తన అన్న చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి సోదరుడు చంద్రశేఖర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఉగ్రదాడి పిరికిపంద చర్య

● పలు ప్రాంతాల్లో శాంతి ర్యాలీ

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదాన్ని దేశం నుంచి తరిమికొట్టాలని రాందేవ్‌రావు హాస్పిటల్ ఎండీ కల్నల్ కమలాకర్ పిలుపునిచ్చారు. పహల్గాంలో ఉగ్రవాదుల దమనకాండకు నిరసనగా రాందేవ్‌రావు హాస్పిటల్, కుముదినిదేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బంది మంగళవారం 75 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో శాంతి ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్ నుంచి కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్డు గాంధీ విగ్రహం వరకు జరిగిన ర్యాలీని కమలాకర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సీఈవో డా. యోబు తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ మంగళవారం గన్‌పార్కు వద్ద జరిగిన జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల ర్యాలీలో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహబేగం పాల్గొన్నారు.



గన్‌పార్కు వద్ద జరిగిన నిరసనలో పాల్గొన్న అల్లాపూర్ కార్పొరేటర్



75 అడుగుల జాతీయ జెండాతో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న రాందేవ్‌రావు హాస్పిటల్, కుముదినిదేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బంది



ఉగ్రదాడి మృతులకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, రాగం నాగేందర్‌యాదవ్

పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళి

హైదర్‌నగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి, కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొన్నారు. మృతులకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

జానపద సాహిత్య అధ్యయనానికి రామరాజు పరిశోధన పునాది

రాయదుర్గం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): జానపద సాహిత్య అధ్యయనం 70 సంవత్సరాల కాలంలో అనేక మలుపులు తీసుకుందని ద్రవిడ విశ్వవిద్యాలయ జానపద అధ్యయనం శాఖ పూర్వ పీఠాధిపతి ఆచార్య పులికొండ సుబ్బాచారి అన్నారు. దానిని నేడు కొత్త పద్దతుల్లో అధ్యయనం చేయడం ద్వారా మరిన్ని విశేషాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఆచార్య బిరుదురాజు రామరాజు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో హెచ్‌సీయూ తెలుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ.. జానపద సాహిత్య అధ్యయనానికి బిరుదురాజు రామరాజు పరిశోధన పునాది అన్నారు. సాహిత్య లోకానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి పురస్కార గ్రహీత, శాస్త్రవేత్త డాక్టర్ రూప్‌కుమార్, సాహితీవేత్త తిరుపాల్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బొటానికల్ గార్డెన్

అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

రాయదుర్గం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డెక్కన్‌వుడ్స్, ట్రైల్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎకో టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ తెలిపారు. మే 3 సాయంత్రం 4 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు చిలుకూరు రిజర్వ్‌ ఫారెస్టు ప్రాంతంలోని నేచర్ క్యాంపులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా టీం బిల్డింగ్, టెంట్ పిచింగ్, రాత్రిపూట అడవిలో నడక, నైట్ క్యాంపింగ్, క్యాంప్‌ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికి సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, ఉదయం బ్రేక్‌ఫాస్ట్ సదుపాయం కల్పిస్తారని చెప్పారు. కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌లో ఎకో బస్ టూర్‌లో భాగంగా ప్రతి శనివారం మొదటగా బొటానికల్ గార్డెన్ సందర్శన.. అక్కడి నుండి బ్యాటరీ వెహికిల్‌లో వృక్ష పరిచయ క్షేత్రానికి తీసుకువెళ్లి మొక్కలు, థీమ్‌పార్కు, సందర్శనకు వెళ్లనున్నారు. 4వ తేదీ ఉదయం 6 నుంచి 9.30 గంటల వరకు ఫారెస్ట్ ట్రెక్ పార్కు, మంచిరేవులలో బర్డ్‌వాక్ కార్యక్రమం ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 9493549399, 9885298980 నంబర్లలో సంప్రదించాలని రంజిత్ నాయక్ సూచించారు.

నాలా విస్తరణ

సాఫీగా జరిగేనా?

నల్లగండ్ల చెరువు కింది భాగంలో ప్రారంభమైన నాలా అభివృద్ధి పనులు

- కబ్జాలను తొలగించి పనులు చేయాలంటున్న స్థానికులు
- ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజల విమర్శలు



చెరువు వద్ద అధ్వాన స్థితిలో ఉన్న నాలా



భెల్ చౌరస్తా వద్ద జరుగుతున్న నాలా విస్తరణ పనులు

గచ్చిబౌలి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నాలాల విస్తరణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. నల్లగండ్ల చెరువు కింది భాగం నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వరకు సుమారు 2.7 కిలోమీటర్ల మేర ఉన్న నాలాను విస్తరించేందుకు రూ.28 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేయగా అవసరమైన నిధులు సైతం మంజూరయ్యాయి. ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు విభాగం ఆధ్వర్యంలో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అయితే పనులు జరుగుతున్న తీరు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. అభివృద్ధి పనులను నాలా మొదటి నుంచి లేదా చివరి నుంచి ప్రారంభించాలి. అలా కాకుండా మధ్యలో నుంచి పనులు ప్రారంభించి కబ్జాదారులకు అనుకూలంగా పనులు నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి సహజ సిద్ధంగా ఉన్న నాలాలను అనేక వంకర్లు తిప్పారు. ఈసారి ఎస్ఎన్‌డీపీ విభాగం ఆధ్వర్యంలో విస్తరణ పనులు జరుతున్నాయి. అయితే ఇప్పుడైనా పూర్వస్థితిలో ఉన్న నాలాలను పునరుద్ధరిస్తారా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వర్షాకాలం లోపు పూర్తయ్యేనా?

రాబోయే వర్షాకాలం లోపు నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. కానీ పనులు జరుగుతున్న తీరు చూస్తుంటే వర్షాకాలం లోపు ఎలా పూర్తి చేస్తారనే అనుమానం కలుగుతోంది. మరోవైపు అధికారులు సైతం ఇంత తక్కువ సమయంలో పనులు పూర్తయ్యే అవకాశం లేదని చెబుతున్నారు. హుడా ట్రేడ్ సెంటర్ పక్కన జరుగుతున్న పనులు నత్తనడక సాగుతున్నాయి. ఈ క్రమంలో వర్షాకాలం వరకు పనులు పూర్తి చేయడం అటుంచి ప్రారంభించిన పనులను ఎంతవరకు పూర్తి చేస్తారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విస్తరణ కోసం తవ్విన మట్టిని తీసేందుకే సమయం పడుతుందని, అలాంటిది మొత్తం పనులు ఇంత తక్కువ సమయంలో ఎలా చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కనీసం భెల్ చౌరస్తా వరకు అయినా పూర్తి చేస్తే వర్షాకాలంలో వరద సమస్య ఉండదని, లేదంటే లింగంపల్లి, తారానగర్ ప్రాంతాల్లో సమస్యలు ఉత్పన్నమవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూర్వస్థితిలోనే నాలాను విస్తరించాలి

కోట్లాది రూపాయలు వెచ్చించి చేస్తున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఉండాలి. పూర్వస్థితిలోనే నాలాను విస్తరించాలి. చెరువు కింది భాగంలో నాలాను అనేక వంకర్లు తిప్పడం వల్ల ఓ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదు. ఉన్న సమస్యను పరిష్కరించాలని కానీ కొత్త సమస్యలు సృష్టించకూడదు.

- తాడిబోయిన రామస్వామి యాదవ్, మాజీ కౌన్సిలర్

వర్షాకాలం లోపు పూర్తిచేయాలి

నల్లగండ్ల, భెల్ చౌరస్తా వద్ద వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలి. అప్పుడే లింగంపల్లిలో వరద సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. కబ్జాదారులపై కఠినంగా వ్యవహరించాలి. కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న క్రమంలో అందుకు తగిన ఫలితం దక్కేలా ఉండాలి.

- మల్లారెడ్డి, స్థానికుడు

గడువులోగా పనులు పూర్తిచేస్తాం

నల్లగండ్ల పెద్ద చెరువు నుంచి భెల్ చౌరస్తా వరకు ఉన్న నాలాను విస్తరిస్తున్నాం. పనులు పూర్తి కావడానికి సుమారు 20 నెలల సమయం పడుతుంది. చెరువు కింది భాగంలో ఉన్న నాలాకు కొన్ని ఆస్తులు అడ్డు వస్తున్నాయి. వాటిని క్లియర్ చేసి తమకు అప్పగించాలని శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులను కోరాం. గడువులోగా పనులు పూర్తిచేస్తాం. ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. నాలాకు కొన్ని ప్రాంతాల్లో సమస్యలు ఉన్న మాట వాస్తవమే. వాటిని క్లియర్ చేసే బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులు తీసుకున్నారు.

- కోటేశ్వర్‌రావు, ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

- కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్



గోపీనగర్‌లో ప్రజలతో సమావేశమైన కార్పొరేటర్

గచ్చిబౌలి, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపీనగర్ దర్గా, చర్చి బస్తీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. మంగళవారం గోపీనగర్, నెహ్రూనగర్‌లో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. డ్రైనేజీ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దోమల బెడదతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్లు వేయాలని, తాగునీరు సక్రమంగా రావడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, అత్యవసర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం

- వరంగల్ సభ విజయవంతం కావడం ఓర్వలేకే మంత్రుల విమర్శలు
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ కనబరిచిన యువకులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడాన్ని ఓర్వలేకనే మంత్రులు బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ సభ విజయవంతం కావడంపై ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు వినేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ఎన్నో వాహనాలను సభకు రాకుండా పథకం ప్రకారం కాంగ్రెస్ పాలకులు అడ్డుకున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలైన తులం బంగారం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు ప్రజలకు అందించాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో యువకుల ప్రతిభ..

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో శంషీగూడకు చెందిన ముగ్గురు యువకులు ప్రతిభ కనబరిచి మెడల్స్, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మంగళవారం కలిశారు. వారిని అభినందించిన ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాధవరం రంగారావు, వెయిట్ లిఫ్టర్లు రవికుమార్, అఖిల్, రాజు పాల్గొన్నారు.



ఓయూ ఓఎస్‌డీ జితేందర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చైతన్యయాదవ్

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చైతన్యయాదవ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అటెండెన్స్ పేరుతో విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్యయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఓయూలోని ఓఎస్‌డీ జితేందర్ నాయక్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లిలోని పలు కళాశాలలు అటెండెన్స్ పేరుతో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు ఆ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అన్వర్, నాయకులు ఉదయ్‌కుమార్, అశ్విన్, జగదీశ్, పవన్ పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): శ్రీలా పార్క్‌ప్రైడ్‌లోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. త్రిదండి చిన్నజీయర్‌స్వామి మంగళ శాసనములతో కోసూరి రామకృష్ణమాచార్యులు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు సుప్రభాత సేవతో ప్రారంభించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని పలువురికి గాయాలు

- రెండు కార్లు, ద్విచక్రవాహనం ధ్వంసం

హైదర్‌నగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ట్రాలీ ఆటో ఢీకొని పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ నుంచి వస్తున్న ఆటో ముందు వెళ్తున్న ఒక బైక్, రెండు కార్లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయాలు కావడంతో పాటు వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో ట్రాలీ డ్రైవర్‌పై కొందరు దాడి చేశారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో జనం గుమిగూడి ఉండడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఆటో డ్రైవర్ షేక్ అహ్మద్‌పై చర్యలు తీసుకోవాలని దెబ్బతిన్న వాహనాల యజమానులు పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



చిన్నారులు ఆడుకునేందుకు ఏర్పాట్లు



సకల సౌకర్యాలు కల్పించారు



అత్యాధునిక వసతులు, ఎక్కడా లేని విధంగా అందమైన పూల మొక్కలు, ఔషద మొక్కలతో విశాలమైన పార్కు మా ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరం. సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. త్వరలోనే ఈ థీమ్ పార్కు ప్రజలకు అందుబాటులోకి వస్తుంది.

- నారాయణ, కాలనీ అధ్యక్షుడు

మనసు పులకించేలా..!

- మయూరినగర్‌లో ఆకట్టుకుంటున్న థీమ్ పార్కు
- రూ.2.75 కోట్ల నిధులతో సకల సౌకర్యాలు
- పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఉద్యానవనం



ప్రత్యేక ఆకర్షణ కోసం..



పార్కులో గుట్టల మధ్య ఏర్పాటు చేసిన పచ్చదనం

మియాపూర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగర శివార్లలో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తే ప్రజలు సేదతీరేందుకు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంపరిధిలోని మియాపూర్ డివిజన్ మయూరినగర్‌లో మల్టిజనరేషన్ థీమ్ పార్కు ఏర్పాటు చేశారు. పనులు చివరి దశకు చేరుకోగా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సుమారు రెండెకరాల విస్తీర్ణంలో రూ.2.75 కోట్లకు పైగా నిధులతో ఈ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా పార్కులో స్మాల్ ప్లాంట్స్, కజుర, కలబంద, సైడర్ గ్రీల్, పాల్‌ప్లాంట్స్, రావి, జాంబో, గార్డెన్ అలంకరణ మొక్కలతో పాటు అనేక రకాల ఔషద మొక్కలు, పూల మొక్కలతో పాటు నీడనిచ్చే మొక్కలు ఏర్పాటు చేశారు. చిన్నారులకు ఆట వస్తువులు, పెద్దవారు సేదతీరేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాకింగ్ ట్రాక్స్, బల్లలు, కొండలు, గుట్టలు, వ్యాయామ సామగ్రితో పాటు చిట్టడివిని తలపించే మొక్కలతో సకల సౌకర్యాలు కల్పించారు. పార్కు అభివృద్ధి విషయంలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ అన్ని శాఖల అధికారులతో మాట్లాడి పెండింగ్ పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. త్వరలోనే పార్కును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వారు పేర్కొన్నారు.

నేటితో ముగియనున్న 'ఎర్లీబర్డ్'

సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2024-25 సంవత్సరానికి టార్గెట్‌ను మించి ఆస్తి పన్ను వసూళ్లు చేశారు. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఎర్లీబర్డ్ స్కీంలో ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ కల్పిస్తామని గ్రేటర్ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఏప్రిల్ 30వ తేదీ (నేటి) వరకు చెల్లించాల్సి ఉంటుంది. గత 29 రోజులుగా ప్రజలు పన్నులు చెల్లించారని, పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరూ చెల్లించాలని, ఒక్కరోజు మాత్రమే గడువుందని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఒక్కరోజు పన్నులు చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.



డంపింగ్‌యార్డ్ వద్ద మున్సిపల్, రాంకీ సిబ్బందికి సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

దుండిగల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గాగిల్లాపూర్ తండాలో ఉన్న రాంకీ డంపింగ్ యార్డ్‌ను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వెలువడుతున్న చెత్తను ప్రాసెస్సింగ్ విధానంపై అధికారులకు, రాంకీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని మున్సిపల్ కమిషనర్‌ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. నిజాంపేట్ కార్పొరేషన్ చెత్తను ఈ డంపింగ్‌యార్డ్‌లో ప్రాసెస్సింగ్ చేయడానికి అనుమతించాలని రాంకీ సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు వీధుల్లో చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఇరు మున్సిపాలిటీ కమిషనర్లను ఆదేశించారు. దుండిగల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్. నిజాంపేట్ కమిషనర్ సాబేరు అలీ, గండిమైసమ్మ దుండిగల్ మండల తహసీల్దార్ మతిన్, బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్‌తో పాటు రాంకీ రాంకీ సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

కష్టపడే వారిని అధిష్టానం గుర్తిస్తుంది

● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి

దుండిగల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీని మరింత ప్రతిష్ట పర్చేందుకు ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో పని చేయాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి కోరారు. వర్గ విభేదాలను వీడి కలిసి కట్టుగా ముందుకు సాగాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బహదూర్‌పల్లిలోని మేకల [illegible] ఫంక్షన్ హాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజవర్గ స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా కో ఆర్డినేటర్లు పారిజాత నర్సింహారెడ్డి, దుర్గం భాస్కర్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ పని చేయాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తేనే కార్యకర్తలకు, నాయకులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపల్లిరెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు లక్ష్మి, నాయకులు బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడి, కొంపల్లి, దుండిగల్, నిజాంపేట్ మున్సిపాలిటీల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కష్టపడినా గుర్తింపు లేదు..

దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షురాలు ఫాతిమాతో పాటు మరికొంత మంది కార్య కర్తలు పార్టీలో తాము కష్టపడి పని చేస్తున్నా గుర్తింపు ఇవ్వడం లేదని, సమావేశాల గురించి సమాచారం ఇవ్వడం లేదని సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.



నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయం పక్క గల్లీలో పారుతున్న డ్రైనేజీ నీరు

పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

నిజాంపేట్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ మున్సిపల్ కార్పొరేషన్ వీధిలో మూడు వారాల నుంచి డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. నిత్యం అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆ వీధి గుండానే ప్రయాణిస్తుంటారు. డ్రైనేజీని బాగు చేయించాలనే ఆలోచన ఎవ్వరికీ రావడం లేదు. ఈ సమస్యతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దీనిపై దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



అదే వీధిలో మ్యాన్ హోల్ నుంచి పొంగుతున్న డ్రైనేజీ నీరు



వీఎన్ఆర్ కళాశాల వద్ద హాల్‌టికెట్, ఆధార్ కార్డును పరిశీలిస్తున్న సిబ్బంది



దుండిగల్ ఎంఎల్ఆర్ఐటీ కళాశాల వద్ద విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి పంపేందుకు వచ్చిన తల్లిదండ్రులు

తొలిరోజు ఎప్‌సెట్ ప్రశాంతం

● ఉ.7 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులు

● బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

దుండిగల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : నగర శివారు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఎప్‌సెట్-2025 తొలిరోజు పరీక్ష ప్రశాతంగా ముగిసింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ ప్రాంతంలో ఉన్న ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల, ఎంఎల్ఆర్ఐటీ కళాశాల బాచుపల్లిలో వీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, దూలపల్లి సెయింట్ మార్టిన్ కళాశాలలో ఎప్‌సెట్ పరీక్ష జరిగింది. ఉదయం 9 గంటలకు పరీక్ష మొదలు కాగా, ఉదయం 7 గంటల నుంచి అభ్యర్థుల హాల్‌టికెట్లు, ఆధార్డులను క్షుణంగా పరిశీలించి విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన ఈ పరీక్షల కోసం పిల్లలను తీసుకువచ్చిన తల్లిదండ్రులు పరీక్ష ముగిసే వరకు కళాశాల ప్రాంతంలోనే వేచి ఉన్నారు. ఎలాంటి అవాంతరం లేకుండా ప్రశాంతం పరీక్షలు జరిగేందుకు పోలీసులు పరీక్ష కేంద్రాల సమీపంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆలస్యంగా వచ్చిన నలుగురికి అనుమతి నిరాకరణ...

షేక్‌పేటకు చెందిన విద్యార్థి వినయ్, నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన సుస్మిత ఆధార్ కార్డు వెంట తెచ్చుకోకుండా సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎప్‌సెట్ పరీక్ష రాసేందుకు వచ్చారు. వారు తిరిగి వెళ్లి ఆధార్‌కార్డు తెచ్చుకునే లోపే టైమ్ అయిపోవడంతో పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. అలాగే, దుండిగల్



పరీక్ష రాయడానికి వస్తున్న విద్యార్థినులు

ఎంఎల్ఆర్‌టీ కళాశాల వద్ద పరీక్ష రాయడానికి వచ్చిన ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు ఆధార్ కార్డు, మరొకరు హాల్‌టికెట్ లేకుండా వచ్చారు. సెంటర్ సిబ్బంది గేటు వద్ద నుంచి వారిని వెనక్కి పంపేశారు.

క్రమశిక్షణతో పనిచేస్తే పార్టీలో గుర్తింపు

●బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి

షాపూర్‌నగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో గుర్తింపు లభిస్తుందని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి అన్నారు. మంగళవారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమానికి మల్లారెడ్డితో పాటు పార్టీ పరిశీలకుడు, కూకట్‌పల్లి, బాలానగర్ బీజేపీ నాయకుడు సురేందర్‌రెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఏర్పాటుపై చర్చించి పేర్లను పరిశీలకుడికి అందజేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బి. శంకర్‌రెడ్డి, రవి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు నందనం దివాకర్, పద్మయ్య, దీపక్, దాసు, దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పార్టీ నేత నందనం దివాకర్ తదితరులు

చెత్తకు కేరాఫ్‌గా ప్రగతినగర్

●ఎప్పటికప్పుడు తరలించని పారిశుధ్య సిబ్బంది

● పేరుకుపోతున్న చెత్తకుప్పలు

● దుర్వాసన, దోమలతో జనం అవస్థలు

నిజాంపేట్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లోని పలు వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. శానిటేషన్ సిబ్బంది సకాలంలో చెత్తను తరలించకపోవడంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారుతున్నాయి. చెత్త వల్ల దోమలు వృద్ధి చెందుతున్నాయని, భరింపలేని దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ప్రగతినగర్ చెరువు వద్ద, ప్రగతినగర్ 5వ వార్డులో, మున్సిపల్ కార్యాలయంలో, మిథిలానగర్‌లో.. ఇలా ఏ వీధిలో చూసినా చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. కార్మికుల విధులను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చూడాల్సిన సూపర్ వైజర్లు, శానిటేషన్ అధికారులు కార్యాలయానికే పరిమితం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రగతినగర్‌లో ఏ రోజు చెత్తను ఆ రోజే ఎత్తి వాహనాల్లో తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రగతినగర్ చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త



ప్రగతినగర్ 5వ వార్డులో ఇలా ..



మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ..

ప్రభుత్వ భూముల్లో ఆగని అక్రమ నిర్మాణాలు

● గతంలో 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనాలు

● స్పందించిన గత కలెక్టర్ ..

● దేవేందర్‌నగర్‌లో 45 ఎకరాలు హెచ్‌ఎండీఏకు అప్పగింత

● కలెక్టర్ బదిలీతో మళ్లీ ఆక్రమణలు

● నోరు మెదపని అధికారులు.. స్థానికుల మండిపాటు

● ప్రభుత్వ భూములంటూ బోర్డులు ఏర్పాటు చేయాలి

గాజులరామారం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూములను కాపాడేందుకు కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు శత విధాలుగా ప్రయత్నిస్తున్నా ఆ ప్రయత్నాలకు కబ్జాదారులు గండికొడుతున్నారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై రౌడీషీట్ తెరిచినా అదురు, బెదురు లేకుండా భూ ఆక్రమణలకు పాల్పడుతూ గదులు నిర్మిస్తున్నారు. వాటిని అమాయకులకు విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలా దేవేందర్‌నగర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో 342, 329, 307 సర్వే నంబర్లలో వందల ఎకరాలు భూములు కబ్జాదారుల చేతుల్లో కనుమరుగైపోయాయి. గతంలో 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి స్పందించిన మేడ్చల్ కలెక్టర్ దేవేందర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి, హెచ్‌ఎండీఏకు 45 ఎకరాల భూమిని అధికారుల సమక్షంలో కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొంతకాలం ఆగిన కబ్జాదారులు కలెక్టర్ బదిలీ కాగానే కబ్జాల పర్వం మొదలు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ 45 ఎకరాల భూమి గురించి ఏ ఒక్క అధికారి కూడా నోరు మెదపక పోవడం వెనుక అంతర్యం ఏమిటని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేసి సరిపెట్టడం కాకుండా ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తే కబ్జాకు గురికాకుండా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్న రెవెన్యూ అధికారులు

సర్వే నెంబరు 307లో కూల్చివేతలు

గాజులరామారం డివిజన్‌లోని గాలిపోచమ్మబస్తీ, సర్వే నంబరు 307లోని ప్రభుత్వ స్థలంలో వెలిసిన ఐదు అక్రమ నిర్మాణాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పోలీసు బందోబస్తు నడుమ ఎక్స్‌కవేటర్ తో మంగళవారం నేలమట్టం చేశారు. అనేకసార్లు గాలి పోచమ్మ బస్తీలో వెలిసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చి వేయడం, మళ్లీ కబ్జాదారులు నిర్మించడం పరిపాటిగా మారింది.



విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

పేద విద్యార్థుల చదువుకు తోడ్పాటునందిస్తా..

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థుల చదువుకు తన తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్టకు చెందిన మహ్మద్ అబ్దుల్ గఫూర్, సఫియా సుల్తానాల కుమార్తె ఇఫాతున్నీసా ఇటీవల వెలువడిన గురుకుల ఇంటర్మీడియట్ పరీక్షల్లో 991 మార్కులు సాధించి రాష్ట్రంలో 5వ ర్యాంక్ సాధించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఇఫాతున్నీసాతో పాటు కుటుంబసభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం మాజీ చైర్మన్ వేణుయాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఆజం పాల్గొన్నారు.

● ఇటీవల సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చాలెంజ్ మార్షల్ ఆర్ట్స్ నాన్ స్టాప్ స్పీడ్ పంచస్ పోటీల్లో కుత్బుల్లాపూర్ నుంచి పాల్గొని మెడల్స్ సాధించిన క్రీడాకారులను ఎమ్మెల్యే వివేకానంద్ అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బూడోకాన్ వ్యవస్థాపకుడు కామేశ్వరావు, కట్టా తేజశ్రీ, దాసరి అక్షయ్, ధీరజ్ రతన్‌రెడ్డి, కుశలవ, ఝాన్సీ, ప్రవీణ్‌నాయక్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం గుంటిగూడకు చెందిన కపూర్ చాన్‌కట్టా(32) ఉపాధి నిమిత్తం కుటుంబసభ్యులతో కలిసి గుండ్లపోచంపల్లికి నాలుగు నెలల క్రితం వచ్చాడు. స్థానికంగా ఇటుకల బట్టీ వద్ద పని చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఇటుకల బట్టీ వద్ద మోటర్‌ను బంద్ చేసేందుకు వెళ్లగా విద్యుత్ షాక్‌కు గురై చాన్‌కట్టా అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటుక బట్టీ యజమాని సాంబశివరావు నిర్లక్ష్యంగా స్టార్టర్‌ను, మోటర్‌ను తడిప్రదేశంలో ఏర్పాటు చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబసభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇటుకబట్టీ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బిహార్ రాష్ట్రానికి చెందిన మనోజ్ మహతో(40) బతుకు దెరువుకోసం మేడ్చల్‌లోని దేవరయాంజల్ గ్రామానికి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతనికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇతను మనస్తాపానికి గురై ఈనెల 28వ తేదీ రాత్రి తాను నివాసముంటున్న ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆర్థిక ఇబ్బందులే ఇతడి ఆత్మహత్యకు కారణమని కుటుంబ సభ్యులు, పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళి

హైదర్‌నగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి, కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొన్నారు. మృతులకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

మానసిక ఒత్తిడితో చెరువులో దూకి వ్యక్తి బలవన్మరణం



రాజశేఖర్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): వాకింగ్‌కు అని ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తేలాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు కథనం ప్రకారం.. జీడిమెట్ల గ్రామానికి చెందిన ఏనుగుల రాజశేఖర్(45) మోడీ బిల్డర్స్‌లో పని చేసేవాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతేడాది ఇతని కుమారుడు మరణించాడు. 8 నెలల క్రితం రాజశేఖర్ కంటి ఆపరేషన్ చేయించుకున్నాడు. డయాబెటిక్ ఉండటంతో ఆపరేషన్ వికటించడంతో రాజశేఖర్ ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 27న సాయంత్రం సమయంలో ఇంట్లో వాకింగ్‌కని చెప్పివెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు అతడి గురించి వెతికినా ప్రయోజనం లేకపోవడంతో జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, మంగళవారం వెన్నెల గడ్డ చెరువులో ఓ వ్యక్తి మృతదేహం తేలియాడుతుండగా గమనించిన స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి కుటుంబసభ్యులను పిలిపించి చూపించగా, మృతుడు రాజశేఖర్ అని గుర్తించారు. కాగా, మానసిక ఒత్తిడిని తట్టుకోలేకే తన అన్న చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి సోదరుడు చంద్రశేఖర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.



వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న లేబర్‌సెల్ అధ్యక్షుడు

భవన నిర్మాణ కార్మికులకు బీఓసీడబ్ల్యూ వెల్ఫేర్ కార్డు అమలు చేయాలి

● కాంగ్రెస్ లేబర్‌సెల్ నాయకుల వినతి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): అర్హులైన భవనిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి బీఓసీడబ్ల్యూ వెల్ఫేర్ కార్డును అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి టీపీసీసీ లేబర్ సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కె. సుదర్శన్‌రెడ్డి, కూకట్‌పల్లి అధ్యక్షుడు సి. భాస్కర్‌లు వినతి పత్రం అందజేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి పలువురు హైదరాబాద్ నగరంలో పాటు శివార్లలో కార్మికులుగా పని చేస్తున్నారని, వారి సంక్షేమం కోసం 1996 సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి దేవేగౌడ, ఇన్‌చార్జ్ కేంద్ర కార్మిక శాఖ మంత్రి రవీంద్ర వర్మలు తీసుకొచ్చిన కార్మికుల బీమా పథకం బీఓసీడబ్ల్యూ వెల్ఫేర్ బోర్డును అమలు చేయాలని కోరారు. ఈ పథకంపై అవగాహన లేక ఎంతో మంది కార్మికులు నష్టపోతున్నారన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కార్మిక చట్టంలో మార్పు చేసి, బీఓసీడబ్ల్యూ వెల్ఫేర్ బోర్డులో అర్హులైన ప్రతి భవన, ఇతర నిర్మాణ కార్మికుడు, వారి కుటుంబ సభ్యుల పేర్లు తప్పనిసరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.